క్లుప్తంగా

జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు అప్రజాస్వామికం

నిజామాబాద్‌అర్బన్: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేయడం అప్రజాస్వామికమని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సెషన్ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం రాష్ట్ర ప్రభుత్వ అధికార అహంకారానికి నిదర్శనమన్నారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిరసనలు, కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

హక్కుల కోసం పోరాడిన వ్యక్తి గొర్రెపాటి



పుస్తక పరిచయం చేస్తున్న సభ్యులు

నిజామాబాద్ సిటీ: మానవహక్కుల ఉద్యమ నాయకుడు, ప్రముఖ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు జీవితాంతం పేదల హక్కుల కోసం పోరాడారని రిటైర్డ్ న్యాయమూర్తి కృష్ణగోపాల్‌రావు గురువారం అన్నారు. జిల్లాకేంద్రంలోని ఎల్లమ్మగుట్టలో గొర్రెపాటి పుస్తక పరిచయ సభను నిర్వహించారు. సమావేశంలో న్యాయవాది పరుచూరి శ్రీధర్, రమేశ్, గంగన్ అన్వేశ్, పవన్ ప్రసాద్ పాల్గొన్నారు.

నేవీకి ఎంపికైన పూర్వ విద్యార్థికి సన్మానం



అనుదీప్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సిరికొండ: ఇండియన్ నేవీకి ఎంపికైన పూర్వ విద్యార్థి అనుదీప్‌గౌడ్‌ను, అతని తల్లి లావణ్యను సిరికొండ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో గురువారం ఘనంగా సన్మానించారు. పాఠశాలలో చదివిన విద్యార్థి నేవీకి ఎంపికవ్వడం ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ గడ్డం రాజేశ్ రెడ్డి పేర్కొన్నారు. అనుదీప్‌ను ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

శ్మశానవాటిక పరిశీలన

నిజామాబాద్ సిటీ: బోర్గాం(పి) పరిధిలోని ప్రభుత్వ స్థలం, ఎస్సీ, మైనారిటీ వర్గాలకు సంబంధించిన శ్మశాన వాటిక స్థలాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పరిశీలించారు. గతంలో బోర్గాం(పి)లో అంగడిబజార్, పశువుల సంతగా ఉన్న కెనాల్ సమీపంలోని స్థలాన్ని కొందరు కబ్జాకు యత్నిస్తున్నారని ఫిర్యాదుచేశారు. దీంతో గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. రెవెన్యూ అధికారులు, సర్వేయర్ స్వప్న, 4వ పట్టణ పోలీసులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధం చేయాలి



దీక్షలో పాల్గొన్న మోచీ కులస్తులు

నిజామాబాద్‌అర్బన్: ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధం చేయాలని జిల్లా మోచీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముత్యం డిమాండ్ చేశారు. గురువారం ధర్నా చౌక్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలో పాల్గొని మాట్లాడారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం అమలు చేయాలన్నారు. సుధాకర్, గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ రాజేంద్ర ప్రసాద్, రాజు, సభ్యులు పాల్గొన్నారు.

మొరం అక్రమ రవాణాను అరికట్టండి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

డిచ్‌పల్లి: అక్రమంగా మొరం రవాణా చేస్తున్న టిప్పర్లను నిలిపివేయాలని, అడిగితే స్థల యజమాని టిప్పర్లు ఎక్కించి తొక్కిస్తానని బెదిరింపులకు గురి చేస్తున్నారని డిచ్‌పల్లి ఖిల్లా వీడీసీ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం డిచ్‌పల్లి తహసీల్దార్ ప్రభాకర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. వీడీసీ సభ్యులు బూస సుదర్శన్, గిరి, సాయారెడ్డి, మురళి, సాయిలు, ఆనంద్, శ్రీనివాస్, చిన్న గంగారాం తదితరులు పాల్గొన్నారు.



రావుట్లలో కామదహనం చేస్తున్న గ్రామస్తులు



తాళ్లరామడుగులో..

ఘనంగా హోలీ వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: నగరంలో గురువారం సాయంత్రం కామదహన వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. హోలీకి ముందు రోజు కామన దహనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు రంగులు చల్లుకున్నారు. ఉపాధ్యాయులు పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. సార్గమ్మ ఉన్న గ్రామాల్లో ఒకరోజు ముందుగానే హోలీ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇందల్వాయిలో సాంప్రదాయంగా వస్తున్న రాతి గుండును ఎత్తేందుకు యువకులు పోటీ పడ్డారు.



వివేకానంద వెల్ఫేర్ కాలనీలో కామదహనం చేస్తున్న కాలనీవాసులు



కోటగల్లిలో ఆర్యసమాజ్ సభ్యులు



డిచ్‌పల్లి: గాంధీనగర్‌లో..



మహాలక్ష్మినగర్ కాలనీలో..



హోలీ వేడుకల్లో సిరికొండ కిడ్స్ పార్క్ పాఠశాల చిన్నారులు



గన్నారంలో యువకులు



డిచ్‌పల్లి మండలం సుద్దపల్లిలో..



కాకతీయ ఒలింపియాడ్ పాఠశాలలో..



ఫ్యూచర్‌లైన్ పాఠశాలలో..

ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు తగదు

డిచ్‌పల్లి: నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డిపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేశ్ అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని డిచ్‌పల్లి మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలసాని శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎంపీగా రెండు సార్లు గెలిచిన అర్వింద్ ఇప్పటి వరకు ఎన్ని అభివృద్ధి పనులు చేశారో చెప్పాలన్నారు. జక్రాన్‌పల్లిలో ఎయిర్‌పోర్టు మంజూరు చేయిస్తామని ఎంపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. నవోదయ రూరల్ నియోజకవర్గంలోని జక్రాన్‌పల్లి మండలంలోనే ఏర్పాటవుతుందని అన్నారు. నిజామాబాద్‌లో ప్రారంభించిన పసుపుబోర్డు అసలు ఎక్కడ పని చేస్తుందో బీజేపీ నాయకులు చెప్పాలని ప్రశ్నించారు. దినేశ్‌కు ఎమ్మెల్యేను సవాల్ చేసే స్థాయి కాదని, అభివృద్ధిపై చర్చకు తామే సరిపోతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిన్నోల్ల నర్సయ్య, రాంచందర్ గౌడ్, డాక్టర్ షాదుల్లా, న్యాస రాజేశ్వర్, సాయిలు, శ్రీనివాస్, ఇబ్రహీం, రాజన్న, రాజారాం, ఆశారెడ్డి, సురేశ్, వేణు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్

ప్రభుత్వం మాదిగలపై కపట ప్రేమ చూపుతోంది

డిచ్‌పల్లి: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత చేయకుండా ఉద్యోగాల ఫలితాలను విడుదల చేయడాన్ని నిరసిస్తూ గురువారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు రిలేదీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు గంధమాల నాగభూషణం మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలపై కాంగ్రెస్ ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోందని విమర్శించారు. కార్యక్రమంలో డప్పు నర్సయ్య, కిష్టయ్య, నక్క రాజేందర్, దీపక్, మహేందర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



డిచ్‌పల్లిలో రిలేదీక్షలు నిర్వహిస్తున్న నాయకులు

కరువు భత్యం అమలు చేయాలి



బోధన్‌లో మాట్లాడుతున్న పోశెట్టి

బోధన్: బీడీ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు పెరిగిన కరువు భత్యం అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి దాల్‌మల్క పోశెట్టి డిమాండ్ చేశారు. గురువారం పట్టణ కేంద్రంలోని తట్టికోట కాలనీలో ఆయన కార్మికులతో కలిసి మాట్లాడారు. పెరిగిన కరువు భత్యం ఏప్రిల్ 1 నుంచి అమలు కావాల్సి ఉందని, బీడీ యాజమాన్యం స్పందించి బీడీ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు అమలు చేయాలన్నారు. కార్మికులు మణెమ్మ, రమాదేవి, సుశీల, లక్ష్మి, గంగామణి, రాజమణి, పోచవ్వ పాల్గొన్నారు.

డీపీవోను కలిసిన జీపీ కార్యదర్శులు



డీపీవోను సన్మానిస్తున్న జీపీ కార్యదర్శులు

వేల్పూర్: వేల్పూర్ మండలం లక్కోర జీపీ కార్యదర్శి, జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షుడు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నూతన డీపీవో శ్రీనివాస్‌రావును జీపీ కార్యదర్శులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. జీపీలకు నిధులు రాక గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల మరమ్మతు, చెత్తను తీసుకెళ్లే ట్రాక్టర్లలో డీజిల్‌కు చెల్లింపులు లేక చాలా ఇబ్బందిగా మారిందని డీపీవోకు విన్నవించినట్లు వారు తెలిపారు.

యువకుడి అదృశ్యం

జక్రాన్‌పల్లి: మండల కేంద్రానికి చెందిన నట్ట అశోక్ అనే యువకుడు అదృశ్యమైనట్లు ఎస్సై తిరుపతి గురువారం తెలిపారు. ఈ నెల 8న జక్రాన్‌పల్లిలోని తన ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అశోక్ భార్య సంజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. అశోక్ ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు.



అశోక్

వైభవంగా ఉత్తరతిరుమల బ్రహ్మోత్సవాలు



పూజలు చేస్తున్న వేద పండితులు

నిజామాబాద్ రూరల్: నగరంలోని గంగాస్థాన్ ఫేజ్–2లో ఉన్న ఉత్తర తిరుమల క్షేత్రంలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను గురువారం నిర్వహించారు. ఉదయం నిత్యహోమం, బలిహరణ, మహాలక్ష్మీ హోమం, పలు పూజా కార్యక్రమాలు చేపట్టారు.

సీపీని కలిసిన జెడ్పీ మాజీ చైర్మన్



సీపీతో జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు

నిజామాబాద్ రూరల్: పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సాయి చైతన్యను నగరంలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు మర్యాద పూర్వకంగా కలిశారు. మురళీకృష్ణ ఆలయం, లక్ష్మిప్రియనగర్ వీపీఎస్ స్కూల్ వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నళ్లను పునరుద్ధరించాలని సీపీని కోరారు. కార్యక్రమంలో అంజయ్య, సుదర్శన్ రెడ్డి, రాజ గౌడ్ పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ చూపాలి



విద్యార్థినులకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్

డిచ్‌పల్లి: విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ చూపాలని ఇందల్వాయి మండల పీహెచ్‌సీ వైద్యాధికారి సుశాంత్‌రెడ్డి సూచించారు. గురువారం డిచ్‌పల్లి ఖిల్లా గ్రామంలోని బాలికల హాస్టల్‌లో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వై శంకర్, స్వప్న, దేవపాల, రేణుక, శోభ, ఆశా కార్యకర్తలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

అవస్థల ప్రయాణం



తారు లేచి పోయిన రోడ్డు

- పన్నెండేళ్లుగా మరమ్మతులు కరువు
- ఇబ్బందుల్లో వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

సిరికొండ: మండల కేంద్రంలోని తారు రోడ్డు పూర్తిగా ధ్వంసమై గుంతలకు నిలయంగా మారింది. దీంతో ప్రయాణికులు అవస్థల నడుమ ప్రమాదకరంగా ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొంది. మండల కేంద్రం నుంచి చిన్నవాల్గోట్ వరకు నాలుగు కిలో మీటర్ల దూరం గల తారు రోడ్డు అధ్వాన్నంగా మారింది. ఈ రోడ్డును గత పన్నెండేళ్ల క్రితం తారు రోడ్డుగా మార్చారు. నాటి నుంచి ఇప్పటి వరకు కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో రోడ్డు బాగా చెడిపోయింది. పోత్నూర్, పెద్ద వాల్గోట్, చిన్నవాల్గోట్ గ్రామస్తులు మండల కేంద్రానికి రావడానికి ఇదే ప్రధాన మార్గం. దీంతో పాటు మండల కేంద్రం నుంచి ఆర్మూర్ ఇతర ప్రాంతాలకు ఈ రోడ్డు గుండానే రాకపోకలు సాగిస్తుంటారు. అటు వైపు వెళ్లే వారికి ఈ మార్గం చాలా దగ్గరవుతుంది. సిరికొండ, చిన్నవాల్గోట్ గ్రామాలకు చెందిన రైతులు పొలాలకు ఈ దారి వెంటనే వెళ్తుంటారు. ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ఇదే మార్గంలో ఉంది. ప్రభుత్వ పాఠశాల దాటిన తర్వాత చిన్నవాల్గోట్ వరకు మధ్యలో నల్లరేగడి నేల కావడంతో వానకాలంలో రోడ్డు కుంగిపోయి ఇబ్బందికరంగా మారింది. ధ్వంసమైన రోడ్డుతో ప్రతి ఒక్కరూ ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై తారు, కంకర లేచిపోయి ఏర్పడ్డ గోతులతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కార్లు, ఇతర వాహనాలకు అడుగుభాగంలో రోడ్డు తగిలి వాహనాలు చెడిపోతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. పాలకులకు ఎన్నిసార్లు విన్నవించినా రోడ్డును బాగు చేయించేవారు కరువయ్యారని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తారు రోడ్డును పునర్నిర్మించాలని అవసరం ఎంతైనా ఉంది.



తారు రోడ్డుపై ఏర్పడిన గుంతలు

గుంతలు ఏర్పడ్డాయి



సిరికొండ నుంచి చిన్నవాల్గోట్ వెళ్లే రోడ్డు బాగా చెడిపోయింది. రోడ్డుపై తారు పూర్తిగా లేచిపోయి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డుపై వెళ్లాలంటేనే భయం వేస్తోంది. ప్రయాణం ఇబ్బందికరంగా మారింది.

– మోహన్, సిరికొండ

నిధులు మంజూరు చేయాలి



మా గ్రామం నుంచి మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా మారింది. రోడ్డుపై తారు కంకర పూర్తిగా తొలగిపోయి ధ్వంసమైంది. ఈ రోడ్డు గుండా రాకపోకలు నరకప్రాయంగా మారింది. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి.

– శ్రీనివాస్, చిన్నవాల్గోట్

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

సిరికొండ: మండల కేంద్రంలోని పీఎంశ్రీ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో బాలికా శిశు సాధికారత క్లబ్ కార్యక్రమంలో భాగంగా ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక స్వావలంబన, బాలికల సాధికారతపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. బ్యాంక్ ఆఫ్ బరోడా సీనియర్ మేనేజర్ శ్రేయస్ చందర్ మాట్లాడుతు బ్యాంకు లావాదేవిల గురించి, డబ్బును ఎలా పొదుపు చేసుకోవాలో అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ గడ్డం రాజేశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రేయాస్ చందర్

ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. నాయకులు కేకులు కట్ చేసి పంచిపెట్టారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	88,900	వెండి(కిలో)	1,03,000
22 క్యారెట్స్	82,047	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	40	70	దోసకాయ	30	50
దొండకాయ	25	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	50	గోబిగడ్డ	10	20
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	20	40
పాలకూర	10	20	కరివేపాకు	60	110
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	30	50			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	దిల్‌రూబా(తెలుగు)-11.00, 4.35, 7.30, 10.25 -ఛావా(హిందీ)-1.40
స్క్రీన్-2	యుగానికి ఒక్కడు(తెలుగు)-11.00, 4.40 కోర్ట్(తెలుగు)-1.45, 7.35, 10.30
స్క్రీన్-3	ఆఫీసర్ ఆన్ డ్యూటీ (తెలుగు)-1.30, 7.30 -ఛావా(తెలుగు)-4.30, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఛావా(తెలుగు)-10.00, 4.15 ఆఫీసర్ ఆన్ డ్యూటీ(తెలుగు)-1.20 కోర్ట్(తెలుగు)-7.35, 10.40
స్క్రీన్-2	కోర్ట్(తెలుగు)-10.00, 4.25 ఛావా(తెలుగు)-1.05, 7.30 ఛావా(హిందీ)-10.50
స్క్రీన్-3	ఛావా(హిందీ)-10.30, 1.50 ల్యాంప్(తెలుగు)-5.10 రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్(తెలుగు)-7.35 యుగానికి ఒక్కడు(తెలుగు)-10.45
స్క్రీన్-4	దిల్‌రూబా(తెలుగు)-10.15, 4.10, 7.20, 10.30 1000 వాలా(తెలుగు)-1.25
లలితామహల్	కోర్ట్ (తెలుగు)
దేవి	దిల్‌రూబా(తెలుగు)
నటరాజ్	యుగానికి ఒక్కడు (తెలుగు)
విజయ్	ఛావా (తెలుగు)